నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 354 | గురువారం, 21 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-






## కేబినెట్ భేటీ వాయిదా

3

### 23న నిర్వహించాలని నిర్ణయం

**తొలుత కేబినెట్ భేటీ యాదగిరిగుట్టలో ఉంటుందని సమాచారం**

**ఆ తర్వాత సెక్రెటేరియట్‌లోనే నిర్వహించాలని ఆదేశాలు**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ భేటీని ఈ నెల 21న కాకుండా 23న నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశం యాదగిరిగుట్టలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ప్రాంతంలో జరగనుందని తొలుత భావించినా. బాసరలో సరస్వతి అంత్య పుష్కరాల వల్ల వాయిదావేసి.. సెక్రెటేరియట్‌లో నిర్వహించాలని నిర్ణయించారు.

## ఇటలీలో పీఎం మోడీ



**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** పలు రోజుల నుంచి విదేశీ పర్యటనలతో పీఎం మోడీ చక్కర్లు కొడుతున్నారు. తాజాగా ఇటలీలోని రోమ్‌లో ప్రధానమంత్రి అడుగుపెట్టగా , ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ఆయనకు స్వాగతం పలికారు. భారత్– ఇటలీ సంబంధాల బలోపేతమే లక్ష్యంగా ఇరువురి నేతల మధ్య చర్చలు జరగనున్నాయి. పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ తనకు 'మెలోడీ' టాఫీల (చాక్లెట్ల) ప్యాకెట్‌ను బహుమతిగా ఇస్తున్న వీడియోను మెలోని స్వయంగా షేర్ చేశారు. ఆ వీడియోకు "బహుమతికి ధన్యవాదాలు" అని ఆమె క్యాప్షన్ పెట్టారు. అదే విధంగా ప్రధానమంత్రి మోడీ బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టారెల్లాతో ప్రతినిధి బృంద స్థాయి చర్చలు జరిపారు. ఈ ద్వైపాక్షిక సమావేశంలో పీఎం మోడీ వెంట విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్, విదేశాంగ మంత్రిత్వ శాఖ కార్యదర్శి (పశ్చిమ) సిబి జార్జ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రి, ఇతర సీనియర్ దౌత్య అధికారులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతతో ఉపాధి కూలీలు జాగ్రత్త పాటించాలి -సర్పంచ్ శ్రీరామ్ సుమలత అరవింద్



2

## మాజీ ఎమ్మెల్యేకు 'మాస్ లీడర్' ఫోటో ఫ్రేమ్ అందజేత

2



## ఎన్ఆర్ఐ, గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమంపై సమావేశం

2



## బండి భవిష్యత్ ఏంటి?




**హైదరాబాద్:వాస్తవ తెలంగాణ** కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ వ్యవహారం బీజేపీలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. కమలనాథులను ఢిఫెన్స్‌లో పడేసింది. బీజేపీలో చిచ్చు రగిల్చిందా? పార్టీని నిలువునా చీల్చిందా అన్న చర్చ తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకప్పుడు దూకుడు రాజకీయాలతో నిత్యం వార్తల్లో నిలిచిన బండి సంజయ్ నాయకత్వం, ఇప్పుడు వివాదాలతో డ్యామేజ్లో పడిందనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం బండి సంజయ్‌పై వేటు పడనుందనే చర్చ జరుగుతోంది. ఆయన్ను బర్తరఫ్ చేస్తారనీ, తన కుమారుడు చేసిన నిర్వాకానికి నిరసనగా ఆయనే తన పదవికి రాజీనామా చేస్తారన్న ప్రచారమూ జరుగుతున్నది. అయితే ఇప్పటికే బీజేపీకి పార్టీకి జరగాల్సిన నష్టం జరిగిందని పార్టీ అంతర్గత సమావేశాల్లో ఆవేదన వ్యక్తమవుతోంది. మొత్తంగా బండి భగీరథ్, బండి సంజయ్ తండ్రి కొడుకుల చుట్టూ తిరుగుతున్న పోక్సో వివాదం కమలం పార్టీ ఉనికినే ప్రమాదంలో పడేసిందన్న చర్చ జరుగుతున్నది. ఆ పార్టీలో బండి సంజయ్ అంటే గిట్టని నేతలు పండగ చేసుకుం టున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అంతేకాదు ఆ పార్టీ కీలక నేతలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బండి సంజయ్ వ్యవహారం పై పెదవి విరుస్తున్నారు. పార్టీ పరువు తీశారని అసహనం వ్యక్తం చేస్తున్నారన్న టాక్ సైతం వినిపిస్తోంది. ప్రధాని మోడీ తెలంగాణకు వచ్చి జోష్ నింపాడానే సంతోషం కొద్ది కాలం కూడా ఆ పార్టీకి మిగల్లేదు. ఆ సభకు మూడు నాలుగు రోజుల ముందు నుంచే బండి భగీరథ్ నిర్వాకం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీ యాంశమైంది. కనీసం మోడీ సభతోనైనా ఆ సమస్యను పక్కదారి పట్టించవచ్చనే బీజేపీ చేసిన వ్యూహాత్మకమైన ఆలోచనకు ఈ అంశం దెబ్బకొట్టిందనే భావం వ్యక్తమవుతున్నది. ఈ ఘటన తర్వాత ఒకవర్గం బండి సంజయ్‌కి అనుకూలంగా, మరో వర్గం ప్రతికూలంగా వ్యవహరిస్తోంది. **(మిగతా 2లో..)**





## అవినీతిపై.. ఉక్కుపాదం!

### ₹వెయ్యి లంచానికి.. ₹లక్ష రివార్డ్

తమిళనాడు సీఎం విజయ్ సంచలన పథకం

ప్రభుత్వ ఉద్యోగుల్లో అవినీతి అంతానికి కొత్త నిర్ణయం

₹వెయ్యి లంచం తీసుకున్నట్లు ఆధారాలు చూపితే ₹లక్ష రివార్డ్

ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించిన తమిళ దళపతి

పది గంటలకే ఉద్యోగులు సచివాలయానికి రావాలని నోటీస్

5

తమిళనాడులో విజయ్ సర్కార్ అవినీతిపై ఉక్కుపాదం మోపింది. పారదర్శకత, స్వచ్ఛతను తీసుకురావడమే లక్ష్యంగా అవినీతి నిరోధక విభాగాన్ని బలోపేతం చేస్తూ సాహసోపేతమైన ప్రోత్సాహక పథకాన్ని ప్రకటించింది. ఈ విధానం ప్రకారం ఏ ప్రభుత్వ శాఖలోనైనా ₹1000 లంచం డిమాండ్ చేసినా.. ప్రజలు " సాక్ష్యాధారాలతో స్వేచ్ఛగా ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు చేసిన పౌరులకు ప్రభుత్వం తరపున ₹1,00,000 నగదు బహుమతి ఇస్తామని సర్కారు తెలిపింది. దీనికి 24 గంటలూ అందుబాటులో ఉండేలా 1800 425 1555 అనే ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా ప్రవేశపెట్టింది.

వాస్తవ తెలంగాణ

## ఎండ తీవ్రతతో ఉపాధి కూలీలు జాగ్రత్త పాటించాలి -సర్పంచ్ శ్రీరామ్ సుమలత అరవింద్



**భీమ్‌గల్ రూరల్, వాస్తవ తెలంగాణ** ఉపాధి హామీ కూలీలు ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలని బాబానగర్ గ్రామ సర్పంచ్ శ్రీరామ్ సుమలత అన్నారు. బుధవారం భీమ్‌గల్ మండలంలోని బాబానగర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు పరిశీలించి ఎండ తీవ్రతతో జాగ్రత్త పాటించాలంటూ ఉపాధి హామీ కూలీలకు కూలింగ్ వాటర్, మజ్జిగ, ఓఆర్ఎస్, పాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి కోసం ఉపాధి హామీ కార్మికులు చేస్తున్న సేవ ఎంతో గొప్పది. మండుటెండల్లో సైతం గ్రామం కోసం కష్టపడుతున్న ప్రతి కార్మికుడి ఆరోగ్యం మా బాధ్యత. వారి శ్రమతోనే గ్రామల చెరువులు పునరుద్ధరించబడుతూ, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. వేసవిని దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ పనులు చేపట్టాలని ఉదయం వేళ పనులు చేయాలన్నారు. రైతులు వ్యవసాయ పొలాల్లో చేపట్టే వివిధ పనులు సకాలంలో పూర్తి చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం కొలతల ప్రకారం కూలీలకు డబ్బులు చెల్లిస్తుందని కూలీలు కలసికట్టుగా పనులు చేసుకుంటే గిట్టుబాటు కూలివస్తుందన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో కూలీలకు వసతులు కల్పించాలని అన్నారు.కూలీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంద ఇమ్మాన్యుల్, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శ రమ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మంద వినోద్, కారోబార్ గంగ నర్సయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు 'మాస్ లీడర్' ఫోటో ఫ్రేమ్ అందజేత



**మోత్కూర్, వాస్తవ తెలంగాణ** తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్‌ను మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు బందెల శ్రీను బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్‌కు ఆయన 'మాస్ లీడర్' ఫోటో ఫ్రేమ్‌ను ప్రత్యేకంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్ సంకినేపల్లి రఘునందన్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు కల్లెట్లపల్లి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన మోత్కూర్ పోలీసులు

### తప్పిపోయిన బాలుడిని చిల్డ్రన్స్ హోమ్ కి తరలింపు



**మోత్కూర్, వాస్తవ తెలంగాణ** మోత్కూరు పోలీసులు మరోసారి తమ మానవత్వం చాటుకున్నారు. ఇటీవల మహారాష్ట్రకి చెందిన ఓ అనాధ మహిళను చౌటుప్పల్ లోని అనాధ ఆశ్రమంలో చేర్పించి మానవత్వం చాటుకున్న పోలీసులు, మరో అడుగు ముందుకు వేసి తప్పిపోయిన బాలుడిని చిల్డ్రన్స్ హోమ్ కి తరలించి మరోసారి మానవత్వం చాటుకున్నారు. మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో తిరుగుతున్న ఓ బాలుడిని గుర్తించిన పోలీసులు అతని తల్లిదండ్రుల ఆచూకీ కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. సీఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ఓ బాలుడు షాపుల వద్ద తిరుగుతూ ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే స్పందించిన మోత్కూరు పోలీసులు బాలుడిని తమ ఆధీనంలోకి తీసుకుని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేశారు. అయితే బాలుడు తన పేరు బోగి అభి (12), తన తల్లి పేరు లక్ష్మి అని మాత్రమే చెప్పగలిగాడు. తన తల్లితో కలిసి జనగామ ప్రాంతం నుంచి బస్సులో మోత్కూరుకు వచ్చానని, చిన్నపిల్లల వస్తువులు విక్రయిస్తూ ఉంటామని తెలిపాడు. అనంతరం తల్లి కనిపించకపోవడంతో షాపుల వద్ద తిరుగుతున్నానని బాలుడు చెప్పినట్లు పోలీసులు తెలిపారు. బాలుడు మైనర్ కావడంతో పాటు పూర్తి వివరాలు తెలియకపోవడంతో, సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అతడిని భువనగిరి చిల్డ్రన్ కేర్ హోంకు తరలించారు. బాలుడి తల్లిదండ్రుల వివరాలు సేకరించి వారిని గుర్తించే దిశగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మైనర్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద పరిస్థితుల్లో కనిపించే పిల్లల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సి ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# జర్నలిస్టుల సమస్యలపై జాప్యం తగదు

### -సమస్యలను ఇకనైనా పరిష్కరించండి
### -రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్
### -రాష్ట్ర కేబినెట్ లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి



**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు....** దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఈనెల 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ళలో దాదాపు ముప్పై సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని, కానీ ఇంతవరకు ఏ ఒక్క మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరపలేదని అన్నారు. కనీసం రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా జర్నలిస్టు ప్రధాన సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళయినా.. ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసిన గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకలా సాగుతుందని అన్నారు.జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లబించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని.. చిన్న, మధ్య తరహాపత్రికలను అణిచివేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే పద్దతిలో వ్యవహరిస్తున్నదని మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త మీడియా పాలసీ చేస్తామని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిస్తామని, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకం కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏదీ అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రాష్ట్ర రాజధానిలో ఎటువంటి వివక్ష, వివాదం లేకుండా, సాంకేతికపరమైన సమస్యలు ఎదురుకాకుండా అర్హులైన జర్నలిస్టులందరికి త్వరితగతిన ఇళ్ళస్థలాలు కేటాయించాలని ఆయన కోరారు.

## ఎన్ఆర్ఐ, గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమంపై సమావేశం

### తెలంగాణ ప్రతినిధులతో కలిసి ఏపీ ప్రభుత్వం అధ్యయనం



**అచ్చంపేట, వాస్తవ తెలంగాణ** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐలు, గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి సంబంధించిన విధానాల అమలుపై ఈ రోజు అమరావతిలో ఒక కీలక కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్, ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవి నేతృత్వం వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎం ప్రవాసీ ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ డాక్టర్ వినోద్ కుమార్ ఐఎఫ్ఎస్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, కమిటీ సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, చెన్నమనేని శ్రీనివాస రావుతో పాటు ప్రొఫెసర్లు జునుగురు శ్రీనివాస్, విజయ్ కొర్రా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలు, గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న వలస కార్మికుల సంక్షేమం కోసం రెండు రాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలు, సహాయక కార్యక్రమాలు, భద్రతా చర్యలు, అత్యవసర సేవలపై ప్రతినిధులు విస్తృతంగా చర్చించారు. వలస కార్మికుల సమస్యల పరిష్కారం, వారి కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందించడం, విదేశాల్లో ఇబ్బందులు ఎదురైనప్పుడు తక్షణమే స్పందించడం వంటి ముఖ్యమైన అంశాలపై పరస్పర అవగాహనతో అధ్యయనం నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# బండి భవిష్యత్ ఏంటి?

ముఖ్యంగా పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు నోరుమెదపడం లేదు. ఏం మాట్లాడితే ఏమవుతుందో అనే భావనలో ఉన్నారు. ఎందుకంటే భగీరథ్‌పై ఫోక్సో మరకలు కనిపిస్తున్న నేపథ్యంలో అటు బండికి మద్దతు ఇవ్వాలేక, అటు వ్యతిరేకించలేక మథన పడుతున్నారు. ఇప్పటికే ఈ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మౌనంగా ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. కొన్నేండ్లుగా కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మధ్య అంతర్గత కుమ్ములాటలు ఉన్న సంగతి తెలిసిందే, కలిసి ఒకే వేదిక మీద ఉన్నా ఎడమొహం, పెడమొహంగానే ఉంటారు. బండి కుమారుడు మైనర్‌పై లైంగికదాడికి పాల్పడినట్టు ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో కిషన్‌రెడ్డి ఒక మాట కూడా మాట్లాడకపోవడంతో మధ్య ఉన్న విభేదాలు కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి. దీంతో కిషన్‌రెడ్డి అనుచరులు కూడా ఏది జరిగితే అది జరుగుతుందన్న దోరణితో ఉన్నారు. ప్రతి దానికి సంబంధించే డాక్టర్ కె. లక్ష్మణ్ కూడా బండిపై




అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. ఇంతకు ముందు రాష్ట్ర బీజేపీ ఇన్‌ఛార్జీగా ఉన్న మంత్రి శ్రీనివాస్‌తోనూ బండి సంజయ్‌కి తీవ్ర విభేదాలు ఉన్నట్టు అప్పట్లో వార్తలొచ్చాయి. అందుకే ఆయన్ను అధిష్టానం తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జీల బాధ్యతల నుంచి తప్పించారని వినికిడి. ఈ క్రమంలో బండి సంజయ్ రాజీనామా చేయాలనే డిమాండ్‌కు వీరు మౌనంగా ఉంటూనే మద్దతు ఇస్తున్నట్టు పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతున్నది. పార్టీలో పెరుగుతున్న రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయి. బండి సంజయ్‌కుమార్‌ను మంత్రి వర్గం నుంచి తప్పించి ఎంపీ ఈటల రాజేందర్ లేదా ఎంపీ అర్వింద్‌కుమార్‌కు అప్పగిస్తారనే చర్చ మొదలైంది. ఇదే క్రమంలో బండికి అనుకూలంగా వర్గం కూడా బలమైన వాదనలు వినిపిస్తోంది. బండి సంజయ్ కుమార్‌కు, భగీరథ్ చేసిన తప్పుడు పనికి ఏం సంబంధం అని ప్రశ్నిస్తున్నారు. కుమారుడు చేసిన పనికి తండ్రికి శిక్ష? వేస్తారా? అని ఆయన అనుచరులు సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున్న ప్రచారం చేస్తున్నారు. ఈ ఘటన విషయంలో పార్టీ ఇప్పటివరకు ఒక లైన్ తీసుకోలేని దుస్థితిలో ఉన్నది. దీనిపై చాలా మంది నాయకులు వ్యక్తగత అభిప్రాయాలను చెబుతున్నారు. ఏమైనప్పటికీ పాము తన పిల్లలను తానే తిన్నట్టుగా.. ఆ పార్టీలో నేతల వ్యవహారం రాజకీయంగా మైలేజ్ తీసుకురా వడమేమో కానీ ఇప్పుడు వారి గోతులు వారే తవ్వుకునునే పరిస్థితులు దాపరించాయన్న చర్చ నేతల్లో సాగుతుంది. సొంత పార్టీ నేతలే సైలెంట్ మోడ్ లోకి వెళ్లడం, కీలక నాయకులు స్పందించకుండా దూరం పాటించడం, ఇప్పుడు మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ఒకప్పుడు దూకుడు రాజకీయాలతో నిత్యం వార్తల్లో నిలిచిన బండి సంజయ్ నాయకత్వం, ఇప్పుడు వివాదాలతో డ్యామేజ్ లో పడిందనే చర్చ జరుగుతోంది. సొంత పార్టీ నేతలే సైలెంట్ మోడ్ లోకి వెళ్లడం, కీలక నాయకులు స్పందించకుండా దూరం పాటించడం, ఇప్పుడు మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.



# కేబినెట్ భేటీ వాయిదా

## 23న నిర్వహించాలని నిర్ణయం

**తొలుత కేబినెట్ భేటీ యాదగిరిగుట్టలో ఉంటుందని సమాచారం**

**ఆ తర్వాత సెక్రెటేరియట్‌లోనే నిర్వహించాలని ఆదేశాలు**

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ భేటీని ఈ నెల 21న కాకుండా మే 23కి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సమావేశం యాదాద్రి యాదగిరిగుట్టలో లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ప్రాంతంలో నిర్వహించాలని అనుకున్నారు. సచివాలయంలో జరగాల్సిన భేటీని ఆలయ ప్రాంతానికి మార్చడం రాజకీయంగా, ఆధ్యాత్మికంగా ప్రాధాన్యం సంతరించుకుంది.. ఈ మార్పు బాసరలో సరస్వతి అంత్య పుష్కరాల కార్యక్రమాల వల్ల జరిగింది. మంత్రులు చాలామంది కుటుంబ సమేతంగా కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉండటంతో 21న జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. సీఎం రేవంత్ రెడ్డి మే 23న యాదగిరిగుట్టలో వేద పాఠశాలను ప్రారంభించనున్నారు. కాగా, ఈ సాయంత్రం కేబినెట్ భేటీ సెక్రెటేరియట్ లోనే ఉంటుందని సమాచారం.

వాస్తవ తెలంగాణ



### కీలక నిర్ణయాలు

ఈ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచనలతో ప్రభుత్వ శాఖలు, సీఎం కార్యాలయం తొన్ని చర్యలు అమలు చేయడంపై చర్చ జరగనుంది. ఇందులో ఆన్‌లైన్ సమీక్షలు, ఎయిర్ కండీషనర్ల వాడకం తగించడం, విదేశీ పర్యటనలు పరిమితం చేయడం, వర్క్ ఫ్రమ్ హోమ్ మోడల్ వంటివి ఉంటాయి. గవర్నర్, సీఎం కాన్వాయ్‌లను ఇప్పటికే తగ్గించారు. జూన్ 2 నుంచి అమలు చేయాల్సిన కొత్త పథకాలు, ఇందిరమ్మ హౌసింగ్ ఫేజ్ 2 అమలు, రెండు లక్షల కొత్త చేయూత పెన్షన్లు ఇవ్వడం, ఇతర సంక్షేమ పథకాలు, జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు, కార్యక్రమాలు వంటివి కూడా అజెండాలో ఉన్నాయి. ప్రైవేట్ స్కూళ్ల ఫీజు నియంత్రణ బిల్లు, మహారాష్ట్రతో తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై చర్చలు, మెట్రో రైలు వి స్తరణ, రాజీవ్ యువ వికాసం వంటి అంశాలపై కూడా చర్చ జరగవచ్చు.

### మంత్రివర్గ విస్తరణ కూడా?

యాదగిరిగుట్ట ఆలయం తెలంగాణలో ఆధ్యాత్మిక ప్రాధాన్యం కలిగిన ప్రదేశం. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో పునర్నిర్మాణం జరిగింది. ఈ భేటీ ద్వారా కేబినెట్ సమావేశాలను హైదరాబాద్‌లోనే కాకుండా ఆధ్యాత్మిక ప్రాంతాల్లో కూడా నిర్వహించవచ్చనే సంకేతం ఇస్తున్నట్లవుతోంది. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలు మెరుగు పరచడంపై ప్రకటనలు రావచ్చు. మంత్రివర్గ విస్తరణ కూడా ఈ భేటీలో జరగవచ్చని ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. చాలా మంది ఆశావహులు ఎదురు చూస్తున్న తరుణంలో ఇది కీలకమవుతుంది.

# ఘనంగా గంగమ్మ జాతర





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి అంజనేయులు** మెదక్ మండల పరిధిలోని తిమ్మానగర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలలో గ్రామ పెద్దలు పాల్గొని మహిళలు బోనాలు ఎత్తుకున్నారు. అనంతరం గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు జాతరలు ప్రతీకలని అన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో జాతర ఉత్సవాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జాతరను జరుపుకోవడం సంతోషకరమన్నారు. రైతులకు మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి : సదాశివపేట మండల విద్యాధికారి యన్.శంకర్




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండల విద్యాధికారి యన్ శంకర్ ఆత్మకూరా్ గ్రామములో బుధవారం జరిగిన బడిబాట కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన తల్లిదండ్రులనుద్దేశించి మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామంలో అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని అన్నారు.వారి యొక్క అనుభవంతో విద్యార్థుల మానసిక స్థాయిని బట్టి బోధించడం జరుగుతుందని తెలియజేశారు.తమ విద్యార్థులను మండల పరిషత్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చేర్పించాలని కోరారు మండల విద్యాధికారి శంకర్ ఇంటింటికి వెళ్లి విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు.గ్రామ ప్రజలకుప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వం ఉచితం గా కల్పించే ఉచిత పాఠ్యపుస్తకాలు,వర్క్ పుస్తకాలునోట్ పుస్తకాలు యూనిఫాంఅల్పాహారంమధ్యాహ్నభోజనంఆట వస్తువులులైబ్రరీ పుస్తకాలు గూర్చి తెలియజేశారు.

ఈ సందర్భంగా యంఈఓ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ప్రతి పిల్లవాడు బడిలోనే వుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కోటయ్య, ఉపాధ్యాయులు సందీప్,తాజోద్దీన్,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తారా కళాశాలలో మొదటి దశ అడ్మిషన్లు జరుగుచున్నవి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్తు ద్వారా మొదటి దశలో కేటాయించిన సీట్లకు అడ్మిషన్లు జరుగుచున్నయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రవీణ తెలిపినారు.తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్తు ద్వారా మొదటి దశ లో సీటు వచ్చిన విద్యార్థులు తప్పనిసరిగా ఆన్లైన్లో మీ సమీపములోని మీ సేవ కేంద్రాల ద్వారా గాని, ఆన్లైన్ సెంటర్లలో గాని సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని అప్పుడే మీ సీటు రిజర్వ్ అవుతుందని ప్రిన్సిపల్ తెలిపినారు. ఆన్లైన్లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవడానికి ఈనెల 23వ తేదీ వరకు అవకాశం ఉందని, కళాశాలలో సీటు వచ్చినటువంటి విద్యార్థులు తప్పనిసరిగా 23 లోపు సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని తెలిపినారు. అదేవిధంగా దోస్త్ రెండవ దశ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకునేవారు కళాశాలలోని ఏఐడీపీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలని ఈ కోర్సులలో చేరే విద్యార్థులకు ఉపాధి అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపినారు. కళాశాలలో బీకాంలో బీ.కాం. హెచ్.ఆర్; బీ.కాం. బి.ఎఫ్.ఎస్.ఐ; బి.బి. ఏ. రిటైలింగ్; బి ఫార్మసీ కోర్సులు ఏడీపీ కోర్సులని, వీటికి అప్లై చేసుకుంటే రెండు సంవత్సరాలు కళాశాలలో చదివి, మూడవ సంవత్సరము సంబంధిత కంపెనీలలో, ఇతర కంపెనీలు గాని ఉద్యోగం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపినారు. ఈ కోర్సులలో చేరిన విద్యార్థులు చివరి సంవత్సరం నెలకు 5000 నుండి 10000 రూపాయల వరకు స్టైపండు పొంది అవకాశం ఉందని తెలిపినారు. కావున రెండవ దశ అడ్మిషన్ లకు దరఖాస్తు చేసుకునేవారు పై ఏడిపి కోర్సులతోపాటు కళాశాలలోని ఇతర కోర్సులకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపినారు. దరఖాస్తులు చెయ్యడంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతే తారా కళాశాలలోని జిల్లా దోస్త్ సెంటర్ ని సంప్రదించాలని కోరినారు.

# చరిత్ర ఆనవాళ్లుకు ప్రసిద్ధి మెదక్ పర్యాటక ప్రాంతాలు జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్

## మెదక్ జిల్లా సుసంపన్నమైన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉంది?





**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "పర్యాటక వారోత్సవాల" సందర్భంగా హెరిటేజ్ వాక్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్, అదనపు కలెక్టర్ నగేష్, చరిత్రకు ఆనవాళ్లు మెదక్ పర్యాటక ప్రాంతాలని . భావితరాలకు మెదక్ చారిత్రాత్మక పర్యాటక ప్రాంతాల ఉనికి అందించేలా డాక్యుమెంటరీ తయారీ చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. బుధవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "పర్యాటక వారోత్సవాల" సందర్భంగా హెరిటేజ్ వాక్ లో అదనపు కలెక్టర్ నగేష్ , డిఆర్ఓ అంబదాస్ రాజేశ్వర్ ,మెదక్ ఆర్డీవో రమాదేవి, మత్స్యశాఖ అధికారి మల్లేశం యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, డిపిఓ యాదయ్య, ఇరిగేషన్ ఈ .ఈ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు, వ్యాయామ ఉపాధ్యాయులు, యువత, క్రీడాకారులు, మున్సిపల్ సిబ్బంది తో కలిసి కలెక్టర్ హెరిటేజ్ వాక్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా వెస్లీ పాఠశాలను, మెదక్ చర్చిని, గుల్షన్ క్లబ్ అనంతరం మెదక్ పోర్ట్ సందర్శించి హెరిటేజ్ వాక్ నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా సుసంపన్నమైన చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని కలిగి ఉందన్నారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రాంతాల. ఉనికి. భావితరాలకు అందించేలా జిల్లాలో ఉన్న అన్ని పర్యాటక ప్రాంతాలను డాక్యుమెంటరీ తయారీ చేస్తున్నట్లు వివరించారు. మెదక్ చర్చ్, ,గోల్ బంగ్లా. బారాకమాన్, , మెదక్ పోర్ట్ ఆ ప్రాంతాల సందర్శించి చరిత్రను తెలుసుకోవడం జరిగిందన్నారు. మెదక్ పోర్ట్ అనేది చారిత్రాత్మక పర్యాటక ప్రాంతంగా పర్యాటకులను ఆకర్షిస్తుందన్నారు మెదక్ పట్టణానికి అత్యంత దగ్గరగా ఉంటుందని పర్యాటకులు తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు హెరిటేజ్ వాక్ లో భాగంగా జిల్లా అధికారులు ఈ ప్రాంతాన్ని సందర్శించడం జరిగిందన్నారు మెదక్ పోర్ట్ ప్రాంతంలో మరమ్మత్తులకు అవకాశం ఉన్నందున ఈనెల 22 రోజున హెరిటేజ్ ప్రాంతాలను హైలెట్ చేయడంలో భాగంగా మరమ్మత్తులు నిర్వహించి శానిటేషన్ డ్రైవ్, లైటింగ్ ఏర్పాటుచేసి యువతను పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దుతున్నామన్నారు జిల్లాలో ఉన్న పర్యాటక ప్రాంతాలను ప్రాధాన్యత భావితరాలకు అందించే విధంగా దృష్టి సారిస్తున్నట్లు వివరించారు అన్ని హెరిటేజ్ ప్రాంతాలను మున్సిపల్ కమిషనర్ జిల్లా పంచాయతీ శాఖ సమన్వయంతో ఒక ప్రణాళిక ప్రకారం జిల్లాలో ఉన్న ఆ ప్రాంతాలలు చరిత్ర పుటల్లోకి ఎక్కిన పర్యాటక ప్రాంతాలైన , బురుజులు, చారిత్రాత్మక దేవాలయాలు, డాక్యుమెంటరీ తయారు చేసి హెరిటేజ్ పుస్తక రూపంలో భద్రపరుస్తున్నట్లు ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు .

పర్యాటక ప్రాంతాలలో పర్యాటకులకు రిహాబిటేషన్ సౌకర్యం కల్పించడానికి సిఎస్ఆర్ ఫండ్స్ స్టేట్ లెవెల్ నిధులను దరఖాస్తు చేయిస్తామన్నారు. భావితరాలకు మెదక్ చరిత్ర పుటల ఉనికి తెలియ జే యాలన్నది దీని యొక్క ముఖ్య ఉద్దేశం గా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు, యువత, క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొనుగోలు చేయాలి రైతులు అధైర్య పడొద్దు.. మధ్యవర్తులను ఆశ్రయించవద్దు

## 27,600 మంది రైతులకు 286,60 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** రైతుల నుంచి చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని, రైతులు అధైర్య పడొద్దు అని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ రైతులకు సూచించారు. బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి అదనపు కలెక్టర్ నగేష్,సివిల్ సప్లై అధికారులు, ఆర్డీవో లు, తహసిల్దార్ లు వ్యవసాయ శాఖ అధికారులతో గూగుల్ మీట్ సమావేశం నిర్వహించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..** రైతుల వద్ద నుంచి ధాన్యం చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని, రైతులు అధైర్య పడొద్దు అని ,జిల్లాలో గతం కంటే అత్యంత వేగంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఎలాంటి అక్రమాలు లేకుండా పారదర్శకంగా రైతుల నుంచి ఈరోజు వరకు 200,602.200 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 39,541 రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసి, 27,600 మంది రైతులకు 286,60 కోట్ల రూపాయలు రైతుల అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత స్పీడ్ అప్ చేసి, అకాల వర్షాల నుండి కాపాడడానికి టర్పాలీను కవర్లను అందుబాటులో ఉంచాలని, మిల్లర్లు అన్లోడింగ్ ప్రక్రియను సైతం త్వరిత గతిన చేవట్టాలనీ అధికారులను ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

# లంచం తీసుకుంటూ మహిళా ఎస్సై అవినీతి నిరోధక శాఖ

**బోయినవల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ మే 20,2026,** సికింద్ర ఛానల్ హైదరాబాద్ కరెస్పాండంట్ లంచం తీసుకుంటూ మహిళా ఎస్సై అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడిన ఘటన సికింద్రాబాద్ బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఒక కేసు విషయంలో ఇబ్బందులు పెట్టకుండా ఉండేందుకు నిందితుల నుండి 30వేల లంచం డిమాండ్ చేసిన ఎస్సై. ఏసీబీ అధికారులను ఆశ్రయించిన బాధితులు పోలీస్ స్టేషన్ లోనే కానిస్టేబుల్ విజయ్ తో కలసి 30వేల నగదు తీసుకుంటు మహిళా ఎస్సై నందిత పట్టుబడింది. ఏసీబీ డీ ఎస్పీ చలసాని శ్రీధర్ ఆధ్వర్యంలో అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. పోలీస్ స్టేషన్ లోని సిబ్బంది సెల్ ఫోన్ లు సైతం స్వాదీనం చేసుకొని సోదాలు నిర్వహిస్తున్నారు.



- తమిళనాడు సీఎం విజయ్ సంచలన పథకం
- ప్రభుత్వ ఉద్యోగులలో అవినీతి అంతానికి కొత్త నిర్ణయం
- రూ.వెయ్యి లంచం తీసుకున్నట్లు ఆధారాలు చూపితే లక్ష రివార్డ్
- ప్రజలకు బంపర్ ఆఫర్ ప్రకటించిన దళపతి
- పదింటికే ఉద్యోగులు సచివాలయానికి రావాలని నోటీస్

# అవినీతిపై.. ఉక్కుపాదం

## వెయ్యి లంచానికి.. లక్ష రివార్డ్ !



**వాస్తవ తెలంగాణ** తమిళనాడులో కొత్తగా కొలువుదీరిన సీఎం విజయ్ సర్కార్ అవినీతిపై ఉక్కుపాదం మోపింది. ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత, స్వచ్ఛతను తీసుకురావడమే లక్ష్యంగా అవినీతి నిరోధక విభాగాన్ని బలోపేతం చేస్తూ ఒక సాహసోపేతమైన సరికొత్త ప్రోత్సాహక పథకాన్ని అధికారికంగా ప్రకటించింది. ఈ నూతన విధానం ప్రకారం ఏ ప్రభుత్వ శాఖలోనైనా సరే, మీ నుంచి కేవలం రూ.1000 లంచం డిమాండ్ చేసినా.. ప్రజలు సాక్ష్యాధారాలతో స్వేచ్ఛగా ఫిర్యాదు చేయవచ్చు. లంచాలు అడిగే అధికారులపై సరైన ఆధారాలతో ఫిర్యాదు చేసిన పౌరులకు ప్రభుత్వం తరఫున రూ.1,00,000 నగదు బహుమతి ఇస్తామని సంచలన ప్రకటన చేసింది. ఇందుకోసం 24 గంటలూ అందుబాటులో ఉండేలా 1800 425 1555 అనే ప్రత్యేక టోల్ ఫ్రీ నంబర్‌ను కూడా ప్రవేశపెట్టింది. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని పూర్తిగా నిర్మూలించడానికి ప్రజలను భాగస్వాములను చేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది.




### హామీలు నెరవేర్చే దిశగా..

ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా టీవీకే ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రచార సమయంలోనే తాము అధికారంలోకి వస్తే ఆధార్ కార్డు తరహాలో తమిళనాడు పౌరసత్వ కార్డును జారీ చేస్తామని ప్రకటించింది. ప్రతి కుటుంబం సమగ్ర సమాచారంతో కూడిన ఈ కార్డు ద్వారా, పౌరులు ఎలాంటి దరఖాస్తులు చేసుకోకుండా లంచాలు ఇవ్వాల్సిన అవసరం లేకుండా పుట్టినప్పటి నుంచే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలన్నీ నేరుగా వారి ఇంటి వద్దకే శాస్త్రీయ పద్ధతిలో అందుతాయని హామీ ఇచ్చారు. ప్రస్తుతం 108 సీట్లతో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విజయ్, అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం క్షేత్రస్థాయిలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే మంత్రి అధవ్ అర్జున తొలిసారిగా ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి, పరిపాలనా పారదర్శకతను పెంచే చర్యలపై చర్చించారు.

### డ్రగ్స్, అక్రమ మద్యంపైనా యుద్ధం

అవినీతిపైనే కాకుండా రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ మద్యం రవాణాపై కూడా సీఎం విజయ్ యుద్ధం ప్రకటించారు. తమిళనాడులో మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నామని, డ్రగ్స్ కొన్నా, అమ్మినా గూండా చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు. "ప్రజల డబ్బులోంచి నేను ఒక్క రూపాయి కూడా ముట్టుకోను, అవినీతి రహిత పాలనను అందిస్తాను" అని సీఎం విజయ్ స్పష్టం చేశారు. రాబోయే 3 నెలల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని వంద శాతం తుడిచిపెట్టేస్తామని హామీ ఇచ్చారు. అక్రమ మద్యం దుకాణాల తొలగింపుతో పాటు పోలీస్ స్టేషన్లలో పౌరులు ఫిర్యాదు చేసేటప్పుడు పారదర్శకత కోసం వీడియో తీసే విధానాన్ని తేవడం, అధికార పార్టీ సభ్యులెవరూ తమ పేరు చెప్పి ప్రభుత్వ కార్యాలయాల పనితీరులో జోక్యం చేసుకోకూడదని కఠిన ఆదేశాలు జారీ చేయడం వంటి నిర్ణయాలు ప్రజల్లో తీవ్ర నమ్మకాన్ని కలిగిస్తున్నాయి.

### లంచావతారుల్లో ఆందోళన

మరోవైపు సీఎం విజయ్ తీసుకున్న ఈ నిర్ణయం లంచాలకు అలవాటుపడిన ప్రభుత్వ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. దీనికి తోడు సీఎం విజయ్ స్వయంగా ఒక సాధారణ ప్రభుత్వ ఉద్యోగిలా ప్రతిరోజూ సచివాలయ కార్యాలయానికి కరెక్ట్ సమయానికి వచ్చి విధులు నిర్వర్తించడం అధికారులందరినీ విస్మయానికి గురిచేస్తోంది. అంతే కాకుండా ఇకపై ఉద్యోగులు విధిగా 10 గంటలకే సచివాలయ విధులకు హాజరుకావాలని విజయ్ నోటీస్ పంపారు.. ముఖ్యమంత్రి స్వయంగా ఆదర్శంగా నిలుస్తూ, అవినీతి నిరోధానికి తీసుకుంటున్న ఈ సంచలన చర్యలను సామాన్య ప్రజలు, పేదవారు సాదరంగా స్వాగతిస్తున్నారు.

# మేడ్చల్ జిల్లా లో ఎస్ఐఆర్ కు సంబంధించినా పలు సమస్యలపై కలెక్టర్ మను చౌదరి తో ఎక్స్ ఎమ్మెల్యే ఎన్విఎస్ఎస్ ప్రభాకర్...



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ ఎక్స్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాలో జరుగుతున్న జనాభా లెక్కల సేకరణ, త్వరలో ప్రారంభం కానున్నా సందర్భంగా ఎస్ ఐ ఆర్ సంబంధించిన పలు విషయాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి ని వారి కార్యాలయంలో కలిసారు. ఎస్ ఐ ఆర్ లో ఎదురుకానున్న సమస్యలు , జరుగుతున్న తీరుతన్నులు , సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో బిజెపి నాయకులు డాక్టర్ ఎస్ మల్లారెడ్డి, బుద్ధి శ్రీనివాస్ , ఏం కాంతారావు , గౌరిగి కృష్ణ , తిరుమల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో వసూళ్ల రాజా అరెస్ట్!

**సీఎం మనిషినంటూ బెదిరింపులు..**
**భూ వివాదాల్లో సెటిల్‌మెంట్‌లే లక్ష్యం**
**స్కూళ్లు, బార్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులే టార్గెట్**
**ఆర్‌టీఐల పేరిట బెదిరింపులు..**
**సైబరాబాద్ పోలీసుల అదుపులో సంతోష్ గుప్తా**




**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** మెదక్ జిల్లా శివంపేటకు చెందిన సంతోష్ గుప్తా అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా భూ వివాదాలు, సెటిల్‌మెంట్‌లు, బెదిరింపుల ద్వారా పలువురిని వేధిస్తున్నాడనే ఆరోపణలు వెలుగుచూశాయి. కుత్బుల్లాపూర్, కొంపల్లి, సుచిత్ర, మేడ్చల్ ప్రాంతాల్లో ఇతని బాధితులు ఉన్నట్లు సమాచారం. తాను కాంగ్రెస్ నాయకుడినని, ముఖ్యమంత్రి సన్నిహితుడినని, మంత్రులు తన మాట వింటారంటూ వ్యాపారులు, రియల్ ఎస్టేట్ నిర్వాహకులను భయపెట్టడం ఇతనికి అలవాటుగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా స్కూళ్లు, బార్లు, రియల్ ఎస్టేట్ కార్యాలయాలు, వెంచర్ నిర్వాహకుల్లో లోపాలు వెతికి ఆర్‌టీఐ దరఖాస్తులు వేస్తానంటూ బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఘటనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఖరీదైన కార్లలో తిరుగుతూ, ఖద్దర్ దుస్తులు ధరించి హుందాగా వ్యవహరించే సంతోష్ గుప్తా, హోటళ్లలో కూర్చొని సెటిల్‌మెంట్‌ల పేరుతో బెదిరింపులకు పాల్పడేవాడని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఓ వివాదంలో సీఐని ఇరికించి సస్పెండ్ చేయించడంలో కూడా కీలక పాత్ర పోషించినట్లు ప్రచారం సాగుతోంది. తాజాగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మునిరాబాద్‌లో ఆర్ఆర్ రియల్ ఎస్టేట్‌కు చెందిన వ్యాపారికి ఫోన్ చేసి, "నేను సీఎం మనిషిని.. మీ భూమిలో సమస్య ఉంది.. వెంటనే వచ్చి కలవాలి.. లేకపోతే చర్యలు తీసుకుంటా" అంటూ బెదిరించినట్లు సమాచారం. దీంతో బాధిత వ్యాపారి సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు ఆధారంగా నిఘా ఉంచిన పోలీసులు సంతోష్ గుప్తాను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అరెస్టు అనంతరం మీడియా ఎదుట ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఇతని అక్రమాలపై మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు.

# ఎల్వినో కేఫ్ ప్రారంభోత్సవం

**ఉప్పల్ భగాయత్‌లో 'ఎల్వినో కేఫ్' ను ప్రారంభించినా మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**







**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్,/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం లో బుధవారం ఉప్పల్ భగాయత్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'ఎల్వినో కేఫ్'ను ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

**రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ:** "ఉప్పల్ అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ యువతకు ఉపాధి కల్పిస్తూ, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించే ఇలాంటి కేఫ్‌లు రావడం సంతోషకరం. యాజమాన్యానికి నా శుభాకాంక్షలు. ఎల్వినో కేఫ్ ఉప్పల్‌లో మంచి పేరు తెచ్చుకోవాలని, వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. యాజమాన్యం అనిల్, ప్రేమ్, రంజిత్, అనిల్, జస్వ, శ్రీధర్ లకు శుభాకాంక్షలు తెలిపి, కేఫ్‌ను సందర్శించారు.

**ఈ కార్యక్రమంలో:** బండి మల్లారెడ్డి , సల్ల ప్రభాకర్ రెడ్డి, తుమ్మల రెడ్డి, వరకల మదన్ గౌడ్, బీమ్ సీన్ , వెంకటేష్, చంద్రారెడ్డి, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ మెదక్ ఆర్డీవో రమాదేవి



**వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు** ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పై సమావేశం ఆర్డీవో కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియలో బీఎల్ఓల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, లక్ష్యాలకు అనుగుణంగా మ్యాపింగ్ పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఖచ్చితమైన ధృవీకరణ, సరైన డేటా నమోదు, పారదర్శకతతో పని చేయాలన్నారు. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారు. ఈ సమయంలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తారన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఫారం–6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. బీఎల్ఓలు పాస్వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు ఎస్ ఐ ఆర్ అధికారులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల డబ్బులు వెంటనే చెల్లించాలి - ఉపాధి కూలీలకు కూలి రేట్లు పెంచాలి











**చెన్నూర్, మే 20. (వాస్తవ తెలంగాణ న్యూస్) :** చెన్నూరు మండలం వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి కనికరపు అశోక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ.. వ్యవసాయ కూలీలు, ఉపాధి కూలీలు రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితి ఉందని, నిత్యవసర ధరలు ఇరగడం వల్ల అనేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వైద్యం, విద్యకు లక్షల రూపాయలు అప్పు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోడంకి చందు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కూలీల ను ఆదుకోవాల్సిన పరిస్థితి ఉందని, కూలీలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు, పింఛన్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని అన్నారు. తదనంతరం చెన్నూరు మండలం వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి బోండ్ల సరిత, ఉపాధ్యక్షులుగా రమాదేవి, సహాయ కార్యదర్శిగా జక్కుల మారయ్య, కోశాధికారిగా రాతి పెల్లి నాగేష్, కమిటీ సభ్యులుగా మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# దుండిగల్‌లో వడగాల్పుల హెచ్చరిక

**ఐదు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ కమిషనర్ సూచన**




**దుండిగల్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** తెలంగాణ రాష్ట్రంలో వడగాల్పుల తీవ్రత పెరిగే అవకాశముందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుండిగల్ సర్కిల్-59 డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 20 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఐదు రోజులపాటు వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు మధ్యాహ్న




సమయంలో అత్యవసరం లేకుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తగినంత నీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ వంటి ద్రవపదార్థాలు తీసుకోవడంతో పాటు తేలికపాటి దుస్తులు ధరించాలని సూచించారు. ఎండలో ఎక్కువసేపు పని చేయకుండా ఉండాలని కోరారు. హీట్ స్ట్రోక్ లక్షణాలు కనిపించిన వెంటనే సమీప వైద్యశాలను సంప్రదించాలని, ప్రజలందరూ ఆరోగ్య భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణి కరణ్ తెలిపారు.

# కొంపల్లిలో వేగంగా జనగణన ప్రక్రియ

**218 ఎన్యుమరేషన్ బ్లాకుల్లో ఇంటింటికీ సిబ్బంది పర్యటన**

**ప్రజలు పూర్తి సహకారం అందించాలని డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య విజ్ఞప్తి**





**కొంపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** కొంపల్లి సర్కిల్-56 పరిధిలో భారత జనగణన కార్యక్రమం సజావుగా, సమర్థవంతంగా కొనసాగుతోందని ఛార్జ్ సెన్సస్ అధికారి, డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య తెలిపారు. సర్కిల్ పరిధిలో మొత్తం 218 ఎన్యుమరేషన్ బ్లాకులు (ఈబీలు) ఏర్పాటు చేసి, ప్రతి బ్లాక్‌కు ప్రత్యేక ఎన్యుమరేటర్లను నియమించినట్లు వెల్లడించారు. నియమిత ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ప్రజల వివరాలను సేకరిస్తున్నారని పేర్కొన్నారు. జనగణన కార్యక్రమం పురోగతిని పరిశీలించేందుకు ఆమె ఫీల్డ్ స్థాయిలో పర్యటించి, ఎన్యుమరేటర్ల పనితీరును సమీక్షించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సిబ్బంది విధులు నిర్వహిస్తూ, ఎటువంటి లోపాలు లేకుండా ఖచ్చితమైన సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఫీల్డ్ సందర్శన సందర్భంగా ఎన్యుమరేటర్లకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించినట్లు తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు, కుటుంబాల వివరాలను కచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని యాప్‌లో సకాలంలో నమోదు చేసి సింక్ చేయాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలు ఎదురైన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కొంపల్లి సర్కిల్ ప్రజలకు డి. లావణ్య ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. జనగణన సిబ్బంది ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు సరైన వివరాలు అందించి పూర్తి సహకారం అందించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ఖచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తాయని, భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల రూపకల్పనలో ఈ సమాచారం ఎంతో కీలకంగా ఉపయోగపడుతుందని వివరించారు. ప్రజల సహకారం, ఎన్యుమరేటర్ల కృషితో కొంపల్లి సర్కిల్‌లో జనగణన కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని ఛార్జ్ సెన్సస్ అధికారి, డిప్యూటీ కమిషనర్ డి. లావణ్య పేర్కొన్నారు.

# జీడిమెట్ల పోలీసుల అప్రమత్తతో... అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తికి ప్రాణరక్షణ

- గంటలోనే కుటుంబ సభ్యులను గుర్తించిన జీడిమెట్ల పోలీసులు
- గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించిన పోలీసు సిబ్బంది
- సోషల్ మీడియా సహకారంతో కుటుంబ సభ్యులకు చేరిన సమాచారం







**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...**జీడిమెట్ల పోలీసుల అప్రమత్తతతో అపస్మారక స్థితిలో ఉన్న ఓ వ్యక్తికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని టీఎస్ఐఐసీ కాలనీ రోడ్డు పక్కన ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని సమాచారం అందింది. వెంటనే స్పందించిన జీడిమెట్ల పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్‌ను పిలిపించారు. అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తి వివరాలు తెలియకపోవడంతో అంబులెన్స్ సిబ్బంది సూచన మేరకు అతడిని తక్షణ వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. ఇదిలా ఉండగా, ఆ వ్యక్తి ఫోటోను జీడిమెట్ల పోలీస్ సిబ్బంది సోషల్ మీడియా వేదికలు, జీడిమెట్ల సిటిజన్స్ గ్రూప్, వివిధ వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం చేశారు. దీంతో గంట వ్యవధిలోనే బాధితుడి కుటుంబ సభ్యులకు సమాచారం చేరింది. అనంతరం కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని పోలీసుల సహకారంతో మెరుగైన చికిత్స కోసం బాధితుడిని ఇంక్యూబేషన్ వార్డులో చేర్పించారు. తక్షణ స్పందనతో తమ కుటుంబ సభ్యుడికి ప్రాణరక్షణ కల్పించిన జీడిమెట్ల పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలాజీనగర్ లో పాము కాటు కు మహిళా మృతి..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం బాలాజీ నాగార్ పద్మశాలి కాలనీకి చెందిన సద్దాం హుస్సేన్ తెలియజేసిన ప్రకారం, ఆయన తన భార్య అయిన మారియా ఖాతూన్, వయస్సు 29 సంవత్సరాలు, గృహిణి, మరియు ముగ్గురు కుమార్తెలతో జీవనోపాధి నిమిత్తం ఇక్కడ నివాసం ఉంటున్నారు. తేదీ 18.05.2026 రాత్రి భోజనం అనంతరం కుటుంబ సభ్యులంతా సుమారు రాత్రి 11:30 గంటలకు ఇంట్లో నిద్రించారు. వేడి ఎక్కువగా ఉండటంతో ప్రధాన ద్వారం తెరిచి ఉంచి కూలర్ ఆన్ చేసి నిద్రించారు. 19.05.2026 ఉదయం సుమారు 05:00 గంటలకు ఫిర్యాదుదారుని భార్య మరియ కథూన్ అకస్మాత్తుగా తన ఎడమ చేతి వేళ్లను పాము కాటేసిందని అరిచింది. ఫిర్యాదుదారు పిల్లలను భద్రత నిమిత్తం అక్కడి నుంచి దూరంగా పంపించి, గదిలో ఉన్న పామును కర్రతో కొట్టి చంపాడు. వెంటనే కాటేసిన వేళ్ల పైభాగంలో తాడు కట్టి, ఆమెను మీనాక్షి హాస్పిటల్‌కు తరలించి, అక్కడి నుండి బాలాజీ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, వైద్యులు ప్రథమ చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ ద్వారా సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి రిఫర్ చేశారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బాధితురాలు 20.05.2026 తేదీన ఉదయం సుమారు 08:31 గంటలకు మరణించింది. వైద్యులు పరీక్షించి ఆమె మరణించినట్లు నిర్ధారించారు. కావున ఇట్టి విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది.

# ఉప్పల్ లో పలు అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసినా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి







**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం రూ. 8.36 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 8.36 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు స్థానిక ప్రజల దశాబ్దాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గాన్ని కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, వర్షపు నీటి నిల్వలు, చెరువుల పరిరక్షణ, కాలనీల మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా వెంకట్ రెడ్డి నగర్‌లో రవీందర్ నగర్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణం, ఇందిరానగర్‌లో చిన్న చెరువు సమీపంలో భారీ బాక్స్ డ్రైన్ నిర్మాణం, నేతాజీ నగర్ స్టాం వాటర్ డ్రైన్ పాత రామంతాపూర్ ప్రాంతంలో ఎస్‌డబ్ల్యూ డ్రైన్ల పునర్నిర్మాణం, వాసవి నగర్ నుండి ఎస్టీపీ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం వంటి ప్రధాన పనులు చేపట్టనున్నారు. అలాగే భవాని నగర్‌లో షెడ్ నిర్మాణం, పెయింటింగ్, ఫ్లోరింగ్ పనులు, అంబేద్కర్ సేవా సంఘంలో స్టోర్ రూమ్ నిర్మాణం, రాయజేంద్ర నగర్ శ్మశాన వాటిక ప్రహరీ గోడ మరమ్మతులు మరియు పెయింటింగ్, ఇందిరానగర్ ఈద్గా వద్ద వెయిటింగ్ హాల్ మరియు స్టోర్ రూమ్ నిర్మాణం వంటి సామాజిక మౌలిక వసతుల పనులు కూడా చేపట్టనున్నారు. రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ మధురా నగర్ నుండి వివేక్ నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, సాయి రామ్ కాన్వెంట్ స్కూల్ నుండి యాదయ్య హోటల్ వరకు సీసీ రోడ్డు, రామ్ రెడ్డి నగర్‌లో పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, సాయి కృష్ణ కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ముఖ్యంగా వాసవి నగర్ నుండి ఎస్టీపీ వరకు చేపట్టనున్న బాక్స్ డ్రైన్ నిర్మాణానికి రూ. 1.99 కోట్లు, ఇందిరానగర్ చిన్న చెరువు సమీపంలోని బాక్స్ డ్రైన్‌కు రూ. 98 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు కోట్ల రూపాయల నిధులు కేటాయించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, “ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నాం. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బాచుపల్లి లో వాహనాల దొంగ ముఠా అరెస్ట్

## రూ.10 లక్షల విలువైన 10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం






**బాచుపల్లి, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** జల్సాలు, వ్యసనాల కోసం సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో నగరంలో వరుసగా బైక్ చోరీలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల ద్విచక్ర వాహన దొంగల ముఠాను బాచుపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.10 లక్షల విలువైన 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఏసీపీ బాల గంగిరెడ్డి బుధవారం బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**వ్యసనాలకే దొంగతనాలు**

ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా వెల్దుర్తి మండలం మానేపల్లి గ్రామానికి చెందిన దాసరి సురేష్ అలియాస్ సూరి (19), దాసరి మహేష్ (20) ప్రస్తుతం అల్వాల్ వడ్డెర బస్తీలో నివాసం ఉంటున్నారు. వీరిద్దరితో పాటు మరో ఇద్దరు మైనర్లు కలిసి ముఠాగా ఏర్పడి నగరంలోని పలు ప్రాంతాల్లో బైక్ చోరీలకు పాల్పడుతున్నారు. మద్యానికి, సిగరెట్లకు అలవాటు పడ్డ వీరు జల్సాలకు డబ్బులు అవసరం కావడంతో సులభ మార్గాన్ని ఎంచుకుని చోరీలను వృత్తిగా మార్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. తాళాలు సరిగా వేయని వాహనాలు, నిఘా తక్కువగా ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ద్విచక్ర వాహనాలను ఎత్తుకెళ్లేవారని విచారణలో వెల్లడైంది.

**వాహన తనిఖీల్లో చిక్కిన ముఠా**

బుధవారం ఉదయం బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ సి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రాజీవ్‌గాంధీ నగర్ పరిసర ప్రాంతాల్లో వాహన తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న నలుగురు యువకులను అదుపులోకి తీసుకుని విచారించగా బైక్ చోరీల వ్యవహారం బయటపడింది. అనంతరం నిందితులు చేసిన చోరీలను అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.

**ఏడు స్టేషన్‌ల పరిధిలో చోరీలు**

ఈ ముఠా సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని ఏడు పోలీస్ స్టేషన్‌ల పరిధిలో బైక్‌లను చోరీ చేసినట్లు ఏసీపీ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న వాహనాల్లో మూడు యామహా ఎంటీ–-15 బైక్‌లు, మూడు హోండా యాక్టివా స్కూటీలు, ఒక డియో, ఒక పల్సర్‌తో పాటు మరో రెండు ద్విచక్ర వాహనాలు ఉన్నాయి. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 305(బి) కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

**పోలీసు సిబ్బందికి ప్రశంసలు**

ముఠాను చాకచక్యంగా పట్టుకున్న బాచుపల్లి ఇన్‌స్పెక్టర్ సి. సతీష్ కుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సురేష్, ఎస్ఐ ఎన్. వెంకట్ రాథోడ్, క్రైమ్ సిబ్బంది పి. రాజు, టి. శ్రీనివాస్‌లను ఏసీపీ బాల గంగిరెడ్డి అభినందించారు.

ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఉన్నతాధికారుల నుంచి రివార్డులు అందజేస్తామని ప్రకటించారు. వాహన యజమానులు తమ ద్విచక్ర వాహనాలకు హ్యాండిల్ లాక్‌లతో పాటు అదనపు భద్రతా లాక్‌లు తప్పనిసరిగా వినియోగించాలని ఈ సందర్భంగా ఏసీపీ సూచించారు.

# సెన్సస్ పనులు వేగవంతం చేయాలి: జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్

**ప్రతి ఇంటి వివరాలు గడువులోగా 100 శాతం నమోదు చేయాలని ఆదేశం**

**క్షేత్రస్థాయిలో సూపర్‌వైజర్లు నిరంతర పర్యవేక్షణ చేయాలని సూచన**





**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్ బుధవారం గాజులరామారం సర్కిల్‌కు చెందిన సెన్సస్ సూపర్‌వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మహదేవపురంలోని బ్రైట్‌విల్లే స్కూల్‌లో జరిగిన ఈ సమావేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ పురోగతిపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ సెన్సస్ ప్రక్రియను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తమ పరిధిలోని ప్రతి ఇంటిని గడువులోగా 100 శాతం నమోదు చేసేలా సూపర్‌వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. దేశ అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా సేవల అమలు, సమర్థవంతమైన పాలనకు సెన్సస్ డేటా కీలక ఆధారమని పింకేష్ కుమార్ పేర్కొన్నారు. ముఖ్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబరాబాద్ ప్రాంతంలో విద్య, వైద్యం, గృహనిర్మాణం, మౌలిక వసతులు, సంక్షేమ పథకాల అమలు, నిధుల కేటాయింపులో ఈ గణాంకాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు. సర్వే నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు డేటా విశ్వసనీయతను కాపాడాలని సూచించారు. ప్రజల వ్యక్తిగత సమాచార గోప్యతకు ఎలాంటి భంగం కలగకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూపర్‌వైజర్లకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ యు. వెంకట్రాములు, సెన్సస్ నోడల్ అధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

# మల్లాపూర్లో పెండింగ్ పనులపై మరియు కరెంట్ పోల్స్ కోసం రాధిక గుప్తా కు వినతి పత్రం అందించినా సాయికిరణ్ గౌడ్..



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్** మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం బుధవారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఉమ్మడి మల్లాపూర్ లో పెండింగ్ లో ఉన్న పనులను మరియు ఎలక్ట్రిసిటీ స్తంభాల కొరకు ఉప్పల్ జోనల్ కమిషనర్ అయిన రాధిక గుప్తా ని ఉమ్మడి మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయికిరణ్ గౌడ్ కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో,సీనియర్ నాయకులు టిల్లు ముదిరాజ్, నవీన్ పాల్గొనడం జరిగింది.

